The First Telugu Bi-weekly in Andhra Desa, The only Telugu News Paper for
H. E. H. The Nizam's Dominions

# గోలకొండ పత్రిక

ప్రతి బుధవారము శనివారము ప్రకటింపఁబడును

హైదరాబాదు—దక్కను

103171 GOLAKONDA PATRIKA HYDERABAD Dn

సంపుటము ౫ } ప్రమోదూతనామ సంవత్సర మాఘ శు॥ ౧౩ శనివారము 31-1-31 { సంచిక ౭౧

## బ్రిటిషు ప్రముఖుల పరితాపము

### నిర్బంధముచే గౌరవము గాని విజయము గాని కలుగదు

దక్షిణాఫ్రికా యుద్ధసమయమున మనకు గాంధిగారి మూలమున సైన్యములకు ధనసహాయమును లభించెను. ౩౦ సంవత్సరములకు మున్ను హిందూదేశమునందు బ్రిటిషు ప్రభుత్వముపక్షమున నున్నవారు నేడు ప్రతికూలాభిప్రాయులై యున్నారు" అని బెన్నుగారు వాక్రుచ్చిరి.

కన్సర్వేటివు పక్షమువారు కేంద్రప్రభుత్వమున బాధ్యత నంగీకరించుట కయిష్టులై యున్నారు.

జనవరి ౨౬వ తేదిన పార్లమెంటులో బ్రిటిషు ప్రధానామాత్యులగు రామ్సే మాక్డొనాల్డుగారు రౌండుటేబిల్ మహాసభను గూర్చిన చర్చ నారంభించిరి. ఈ చర్చ రౌండుటేబిల్ సభయందు జరిగిన పనిగూర్చి సింహావలోకనము చేయుటకొఱకే జరిగినది. ఈ చర్చల సారాంశము ప్రకటింపబడుచున్నది మాక్డొనాల్డు గారు చర్చనుప్రారంభించుచు ఇట్లు వ్రాసిరి:—

అప్పుడప్పుడు మన మవలంబించుచుండిన కార్యవిధానము లవలన మాటిమాటికి మనము మరింత ముందునకు బోవలసి యుండవలసివచ్చినది. చర్చిల్ గారు తీవ్రముగ విమర్శించుచు నీతో కొంత జెప్పదలచుకొని యున్నట్లు పత్రికలవల్ల నాకు తెలియ వచ్చినది.

౧౯౧౭వ సం॥ రములో చర్చిలుగారు మంత్రి వర్గములో నున్నప్పుడు మింటోమార్లే సంస్కరణసమయమున దిగువ సందేశమును భారతదేశ ప్రజలకును సంస్థానాధిపతులకును చక్రవర్తిగారు పంపిరి.—

"ఇప్పుడు ఇక్కడనుండియు ప్రజాప్రతినిధి సంస్థలను ఇండియాలో నెలకొల్పుటకు ప్రయత్నములు జరిగి వానిని క్రమక్రమముగ మరింత యెక్కువగా వ్యాపింపజేయుటకు దగిన సమయము వచ్చినదని యిప్పుడు వైస్రాయిగారును, తక్కిన వారు సలహాదారులును తలచుచున్నారు".

౧౯౨౧ సం ఫిబ్రవరి ౯వ తేదివాడు చక్రవర్తిగారు భారతీయులకు మరియొక సందేశము పంపిరి. అప్పుడు కూడ చర్చిల్ గారు మంత్రివర్గములో నుండిరి. ఈ ప్రకటనలో క్రిందివాక్యములు గలవు:

"...౧౯౧౯ సం॥ ప్రజాప్రతినిధి సంస్థ లారంభమయి నవి. ౧౯౨౧ సం॥ లోనివి పైకి వచ్చినవి. ఇప్పుడు మనము చేయుచున్న శాసనము ప్రకారము ప్రభుత్వములో నొకభాగము పూర్తిగా భారతదేశమునందలి ప్రజాప్రతినిధులకు వశమగుచున్నది. ఇది అటుపై రాదగిన సంపూర్ణ బాధ్యతాయుత పరిపాలనమునకు దారిచూపుచున్నది."

కాని భారతదేశముపట్ల మనము నిర్వహింపవలసిన కార్యము ఇంకొకటి మిగిలియున్నది. భారతీయులకు తమ వ్యవహారములను చక్కబెట్టుకొని తమ లాభములను సంరక్షించుకొనగల యధికారము నియ్యవలసియున్నది. ఈ యధికారము లేకపోయినచో ఏదేశమును యాభివృద్ధికి రాజాలదు. సేనను సంబంధించిన యంశము సామ్రాజ్య క్షేమమున కంతయు సంబంధించినది. కాని అంతరంగిక వ్యవహారములకు సంబంధించిన బాధ్యతయంతయు తమకే యీయవలయునని భారతీయులు కోరుట న్యాయసమ్మతము. అంత బాధ్యతను పూర్తిగ ఒకసారి వహించుట యిప్పుడు భారతదేశమునకు కష్టసాధ్యము. అందు కొంతకాలమువరకు కొన్ని యంశములు ఇది సంక్రమించినదేగాని తగిన బలము కలుగకు... వినను సముచితములుగ ఇట్టి యనుభవము అభివృద్ధి చెందుటకు దగిన యవకాశములు కల్పింపబడును. ఇది లేనిచో భారతదేశములో మనము స్థాపించిన దంతయు అసంపూర్ణముగనే యుండిపోవును."

ఇలాంటి ప్రకటన వచ్చిన పిదప అంతటితో ముగించెదను. ౧౯౨౧ సం॥ మార్చి ౯వ తేదివాడు చక్రవర్తి గారు పైప్రకటనకు కలిపిన ఆజ్ఞాపత్రములోని ఈ వాక్యము లివి:

"...భారతదేశములో క్రమముగా బాధ్యతాయుత ప్రభుత్వము అభివృద్ధి గాంచవలెనను వభిప్రాయముతో పార్లమెంటువారు కార్యక్రమము నేర్పరచియుండిరి, ఈ కార్యక్రమము సఫలము గావలయుననియు, మా సామంత రాజ్యములతో బాటు భారతదేశమునకు సామ్రాజ్యములో తగిన స్థానము లభింపవలెననియు మేము ముఖ్యముగ కోరుచున్నాము."

మనము దీనిని గావింపలేనియెడల జగత్ప్రసిద్ధమైన నిర్బంధము దప్ప వేరేదియు గనుపింపదు. ఇది విచిత్రమగు నిర్బంధము. అసాధ్యకరమగు నిర్బంధము. ఈ నిర్బంధము వలన మనకు గౌరవముగాని విజయముగాని కలుగదు. జనసామాన్యమును నిర్బంధించుట యనగా వీరిలో పురుషులు స్త్రీలు పురుషులందరు సంస్థలనుగాని సంఘములనుగాని నిర్బంధించుట గాదు. ప్రజలనందరను నిర్బంధింపవలయును. హిమపర్వతములనుండి కన్యాకుమారివరకు మన సైన్యములను పంపుచు వీలగుచో వారి యత్నములను నిరోధము గలిగింపుడు. ప్రజలనేగాక కొలువులోనియున్న వారును మీరు జయింపగలుగుదురో చూడవలసియున్నది. మన రాజకీయ ప్రతిభ అంతరించినది ప్రపంచమున కంతయు ప్రదర్శించి మనచేతను మనకీర్తి గూడ మలినపరుపబడును. మాకట్టు దగునేమో. అటుగాక హిందూదేశము విశ్వాసమును సూత్రములతో బంధించినయెడల సామ్రాజ్యమునందు ఆదేశము నన సౌఖ్యము గలిగియుండును. కాబట్టి రౌండుటేబిలు సభవారు చేయవలసిన కార్యము తగిన కృతజ్ఞత చూపగలదను భావము మాయందున్నది. మేము రౌండుటేబిలు సభవారు చేయవలసినది అంగీకరించి దాని పరిపూర్తిని ప్రభుత్వమువారు గావించుటను అవకాశము నొసగును."

సర్ సామ్యుయల్ హోరోగారిట్లు ప్రసంగించిరి:—

ఆంగ్లభారత దేశరక్షణ సామాన్యముగ నిర్వహించవలెను. సైన్యము, విదేశ వ్యవహారము, ఆర్థిక స్థిరత్వము నిర్వాహమునే ప్రధానముగ పెట్టుకొన్నయెడల ప్రాంతీయ సంస్థానాధిపతులు రాష్ట్రములలో బాధ్యతాయుత ప్రభుత్వమును ప్రవేశ పెట్టుటకంగీకరించిరి. రౌండుటేబిలు సభాసభ్యులందరును ఏకాభిప్రాయము నందియుండలేదు (సిగ్గు) అంగీకరించిరి

కన్సర్వేటివులు యథార్థవాదులు. తాము నెరవేర్చ జాలనని తెలిసిన వాగ్దానములు వారికి గిట్టవు. ప్రాంతీయ

(తరువాత పేజీ చూడుము.)

నిజాంప్రభువు

# జన్మదినోత్సవ సంచిక

గృహలక్ష్మి అభిప్రాయము

ఈ సంచికయందు నిజాంప్రభువుగారి ఛాయాచిత్రమును, విహారదంతులు అను చిత్రమును, నిజాంరాష్ట్ర పటమును గలవు. సంచికయందు కోటమర్తి నాగేశ్వరశర్మగారి ఆశీస్సు: సందేశము చిదిరె మఠము వీరభద్ర శర్మగారి శుభకాంక్ష; రామకృష్ణ సీతారాము సోదరకవుల నైజామురాష్ట్ర ప్రశంస అను పద్యవ్యాసములు గలవు. ఇందు సందేశము, పునఃపఠనార్హముగ నున్నది. గద్య వ్యాసములలో సి. యస్. నాయుడుగారు వ్రాసిన తెలంగాణము, అనువ్యాసము చాలాబాగుగనున్నది. తెలంగాణమునుగూర్చిన సమస్త విషయములును ఒకచో చేర్చబడినవి. వి. యె. రాజుగారి హైద్రాబాదు నగరాభివృద్ధి, మరియు శేషగిరిరావుగారి నైజాము రాజవంశావళి, ఆడిరాజు వీరభద్రరావుగారి విద్యాభివృద్ధి, అనువ్యాసము కూడ చక్కగ వ్రాయబడినవై యున్నవి.

ప్రతి అంశమును తప్పక చదువవలసిన విషయములు ఇందు గలవు. వెల ౦-౮-౦ లు మాత్రమే. ౯ అణాలు టప్పాచీట్లు బంపిన బుక్కుపోస్టుగా పంపబడును.

గోలకొండ పత్రిక, శూద్రబజారు, హైదరాబాదు దక్కన్

కలరా కలరా

నలుదైపుల కలరా వ్యాపించినను, కాని పరమేశ్వరుని కృపవలన

# జిందాతిలిస్మాత్

దానితో నెట్లు పోటీ చేయుచున్నదో చూడుడు.

పద్మశ్రీ విస్తాంజీ ... రహెంబ్హాయి సా॥ మాకిట్లు వ్రాయుచున్నారు:—

అబ్దుల్ కరీ సా॥ ఎర్రగలుపు. భూసాన్ కంపెని స్టామ్ప్యులగు సోనాపు గారికిని లక్ష్మి నాకను ... కలరా సోకను వీరితపు ... హుసేన్ సా॥ ఎర్రపటు ... జౌషధమును ... ముగనుపమోగించిరి అందుచే వారు ఆరోగ్యమును బొందిరి

... జిందాతిల ... మొదలుకొని ... వారివారి ... త్రాగినను ఇచ్చినను ఈ వ్యాధి అంటదని తెలుపుచున్నాము

జిలిపోని ఉందా

కార్ఖాన జిందా తిలస్మాత్

కాచిగూడ, హైదరాబాదు (దక్కన్)

స్థాపితము

# ఆంధ్ర బ్యాంక్ లిమిటెడ్ 1923

హెడ్ ఆఫీసు మచిలీపట్టణము శాఖలు కాకినాడ హైదరాబాదు దక్కన్

కరెంటు ఎక్కౌంట్లు: రూ. 100. అంతకుపై మొత్తములతోను తెరువ వచ్చును. జనవరినుండి జూన్ వరకు సం॥ నకు రూ. 21/2%, జూలై నుండి డిసెంబరు వరకు సం॥నకు 2/౦ ప్రకారము, కాలపరిమితి నివ్వు నిలువ మొత్తములపై వడ్డీయివ్వబడును. హాలీ ఎక్కౌంట్లమీద జూలై నుండి డిసెంబరుతో అంత్యమగు ఆరు నెలలకు వడ్డీ ఇవ్వబడదు. ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దారు ఖాతా తెరువ వచ్చును.

సేవింగ్సు బ్యాంకు ఎక్కౌంట్లు: రూ. ౧తో తెరువవచ్చును. కల్దారు ఎక్కౌంట్లపై నూటికి సం॥ నకు 41/2, హాలీ ఎక్కౌంట్లుపై నూటికి సం॥నకు రూ. 4చొప్పునను, ప్రతినెల ౧వ తేదీ మొదలు మాసాంతములోగా, రూ. 3000 లకు మించక నిలువయుండు కనీసపు మొత్తము పై వడ్డీఇవ్వబడును. ఒక్కొక్కరిపేర ఒకహాలీ ఒకకల్దార్ ఖాతా తెరవవచ్చును.

ఫిక్సడ్ డిపాజిట్లు రూ 5000 వరకూ ఒక సంవత్సరమునకు 41/4 ఇవ్వబడును. ఇంతకు మించిన మొత్తములకు గాని సంవత్సరముకన్న ఎక్కువ కాలము నిలువ యుంచబడు మొత్తములకు గాని ఇవ్వబడు రేట్లు వివరము, బ్యాంకునందు తెలిసికొనవచ్చును

బ్యాంకు ఆదివారము తప్ప ప్రతిదినము 9 గంటలు మొదలు 3 గంటలు } వరకు తెరచి

శనివారము 9 గంటలు మొదలు 1 గంట } యుండును.

డి.ఎన్. శాస్త్రి ఎ. ఏ. సర్ట్. ఎ. ఐ. బి. సెక్రెటరి } ఎస్. ఎమ్. ఎన్. విజయం ఏజంటు

అభివృద్ధిబొందిన డ్యూరో

ఫౌంటెను పెనాలు

The New Improved "Duro"

రెండు విధములు — హెచ్చు సిరాను మనవి ప్రత్యేకముగ గలవు — వివిధ రంగులవి గలవు —

అన్ని విధములైన ఫౌంటెను పెనాల భాగములు దొరకును — రిపేరు చేయబడును — జిల్లాలనుండి వచ్చు ఆర్డరులు సకాలమునకు బహు జాగ్రతగా చేసి పంపబడును.

సోల్ ఏజెంట్లు:- ఎస్. ఎ, సిద్దికి

రెసిడెన్సిరోడు. హైదరాబాదు

## సాంకీ రిపోర్టు సంగ్రహము

లండనులో జరిగిన రౌండు టేబిలు మహాసభ వారిచే నియమింప బడిన ఫెడరలు రాజ్యాంగ నిర్మాణపు కమిటీ వారిచ్చిన రిపోర్టు యొక్క సంగ్రహము:— ఈ రిపోర్టు సంపూర్ణము కాదు, ఇది యనేక విమర్శలకు తగ్గింపులకు లోనగాక తప్పదు. ఫెడరలు రాజ్యాంగ పద్ధతి యందు సంపూర్ణముగ ప్రతిపాదింప బడలేదు. ముఖ్యము మీద ప్రధాన సూత్రములు మాత్రమే చెప్పబడినవి. ముందు జరగనున్న కార్యపద్ధతి మాచింప బడినది. ఇండియా, ఇంగ్లాండులలో ప్రజాభిప్రాయమును బట్టి దీనిలో కొన్ని మార్పులు కావింప వలయును.

ఫెడరలు గవర్నమెంటు యొక్క ప్రభుత భారతీయులయం దే నిక్షిప్తమై యున్నదను సూత్రము నంగీకరింప బడినది. దీనిని భారతదేశమున నాచరణలో పెట్టుటకు తక్కిన డొమినియనుల రాజ్యాంగ పద్ధతులే మూలాధారము. కార్య నిర్వాహకాధి కారము సార్వభౌముని యందుగాని, వారి ప్రతినిధియైన గవర్నరు జెనరలుగారి యందుగాని నిక్షిప్తమై యుండును. అతడే మంత్రులను నియమించును.

ఫెడరలు మంత్రి వర్గమునందలి మంత్రులెల్లరును శాసన సభలకు సమష్టిగ బాధ్యత వహించి యుందురు. రిజర్వుడు శాఖలకై గవర్నరు జెనరలుగారు, తమ మంత్రులను తామే యెన్నుకొందురు. వీరికి కూడ తక్కిన మంత్రులవలెనే ఫెడరలు శాసనసభల [illegible] యందున గూర్చుండు నధికారము కలదు. వారు తక్కిన మంత్రులతో బాటు [illegible] కాబడుదురో, లేదో నిర్ణయింప బడలేదు.

మంత్రివర్గ సమావేశములపై గవర్నరు జెనరలుగారి కిష్టమున్నచో నధ్యక్షత వహింతురు. లేనిచో సర్వ వ్యవహార వ్రతములను వారు తెప్పించుకొని చూచుట కధికార మున్నది.

రిజర్వుడు శాఖలకు గవర్నరు జెనరలు బాధ్యతకు కావున శాఖలకు గావలసిన ధనమును శాసనసభవారు [illegible] తిరస్కరింపజాలరు. రిజర్వుడు శాఖలకు గావలసిన ధనము సరిగా నందజేయుటకు గవర్నరు జెనరలుగారికి తగినయధికారముండ వలయును. కాని యీ యధికారము మంత్రులతో సంప్రదించి మీదనే చలాయించ బడును.

దేశములో నే ప్రాంతమందైనను శాంతి భద్రతలు చెడకుండ జూచుటకును, ప్రజలలో నేభాగమునకైనను నన్యాయము జరుగకుండుటకును, పబ్లికు సర్వీసుల హక్కులు చెడకుండుటకును కొన్ని రక్షణ లేర్పాటు చేయవలయునని యేకగ్రీవముగ నంగీకరింప బడినది. ఈ సందర్భములలో గావలసిన ధనము నుపయోగించుటకు, తగిన శాసనము గావించుటకు గవర్నరు జెనరలుగారి కధికార మున్నది. ఈ యధికారము, మంత్రుల బాధ్యతకు విరుద్ధముగా నుండగూడదని కొందరు సభ్యులు నొక్కిచెప్పిరి. కమిటీవారు దాని నంగీకరించిరి.

కొన్నికి వ్యవహారములలో భారతదేశము నందును, పరదేశములందును గూడ ఆర్థిక స్థైర్యము పరపతి చెడకుండు రీతిని రాజ్యాంగమును నడిపించుట యావశ్యకము. కావున భారతదేశము యొక్క పరపతి చెడిపోవు వ్యవహారములు జరుగుచున్నవని తోచినచో బడ్జెటు నిర్మాణము నందును ఋణములు లేదా టయారీను గవర్నరు జెనరలు గారు కల్పించుకొనుట కధికారముకలదు. భారతదేశము యొక్క పరపతియు క్రెడిట్టును చెడకుండుటకై రాజకీయ సంబంధములేని యొక రిజర్వు బ్యాంకును స్థాపించి కరెన్సీ ద్రవ్యము వ్యవహారముల నా బ్యాంకు స్వాధీనములో జరుపుచుండవలయును. కాని తత్పూర్వము కరెన్సీ నాణెముల [illegible] చట్టములను మార్చుటకై ప్రవేశపెట్టు బిల్లులకు గవర్నరు జెనరలు గారి యనుమతిని పొందవలయును.

సేటు స్టేటు సెక్రెటరీ గ్యారంటీమీద నియమింపబడిన వారి కీయవలసిన జీతములు పెన్షనులు ఋణములు మున్నగు వానికి గూడ గవర్నరు జెనరలు గారి రిజర్వు శాఖల వలెనే కన్సాలిడేటెడ్ ఫండ్ బాధ్యత నుండి చెల్లించు చుండవలెను.

ఈ విషయములలో తక్కిన ఆర్థిక మంత్రికిని తక్కిన మంత్రులకును భేదము లేదు. గవర్నరు జెనరలు గారి యధికారములతో [illegible] ఆర్థికవిధానమునకు ప్పు మున్నది. వ్యవహారములలో ఆర్థికమంత్రికూడ తాను సభకు బాధ్యుడై యుండును.

ఇప్పటికిప్పుడే తగినంత బంగారము మున్నగు రిజర్వు ఫండు గల రిజర్వు బ్యాంకు నేర్పరుచుట సాధ్యముగాదు గావున ఆర్థికవిధానము కరెన్సీలపై గవర్నరు జెనరలుగారికి తగినంత యధికారముండ వలయును.

గవర్నరు జెనరలుగారికి పైన చెప్పిన ప్రత్యేకాధికారములే గాక యిప్పటివలెనే శాసనములను ప్రోవిన్షియల్సుకు కేటాయింపు మరల [illegible] లోచించుటకై శాసనసభలకు తిప్పిపంపుటకును రిజర్వేషను గావించుటకును నిషేధించుటకును మామూలుగా నధికారముండును. అటికె మతవిషయములకు సంబంధించిన బిల్లుల విషయములో సర్వపక్షములవారిని సమానదృష్టితో జూడవలసియున్నది.

ఫెడరలు రాజ్యాంగమున రెండు శాసనసభలుండును. వీని పరస్పర సంబంధమును నిర్ణయింపలేదు. అందు పెద్ద సభలో 100 మొదలు 150 వరకు సభ్యులుందురు. అందరు సభ్యులెల్లరును ప్రసక్తి లేని [illegible] కలుగుట వారైయుండవలెను. గానీ యోగ్యతాయోగ్యతలు నిర్ణయింపబడిన ఇప్పటి స్టేటు కౌన్సిలు సభ్యులకున్న యోగ్యతలనే నిర్ణయించవచ్చును. పెద్ద సభ్యులెల్లరు రాష్ట్రీయ శాసనసభలు "సింగిల్ ట్రాన్సుఫరబిలు" వోట్లచేత నెన్నుకొందురు. కొందరు అసెంబ్లీలు, డిస్ట్రిక్టు బోర్డులు అప్పటిప్పటికి గల [illegible] సభ్యులు రాష్ట్రీయ సభలతోడనే ప్రత్యక్షముగా చేయుదురు. [illegible] కాలము కొంతకాలముండును. సంస్థానములను ఇండియాకు సంస్థానములకు ప్రతినిధులు కాలేదు.

[illegible] సభలో 300 మంది సభ్యులుందురు. వీరిని ప్రజలు నేరుగా యెన్నుకొందురో, లేక రాష్ట్రీయ శాసనసభ్యులెన్నుకొందురో నిర్ణయము కాలేదు. ఈ సభ సమావేశమైనప్పటినుండి ఐదు సంవత్సరములుండును. గవర్నరు [illegible] దాని నంతకుముందే డిసాల్వుచేయవచ్చును. ఉభయ సభలందు, ముఖ్యముగా పెద్ద సభయందు నిమ్నజాతులు, భారత క్రైస్తవులు, యూరోపియను ఆంగ్లో యిండియనులు, భూస్వాములు, యూరపియను ఇండియను వ్యాపారులు మొదలగు వారలకు ప్రాతినిధ్యముండవలయును.

ఈ యాదేశ సంస్థానములు [illegible] వారిలో మాడింటికి రెండు వంతుల సభ్యులు కోరినగాని మంత్రివర్గము [illegible] జేనామా నియ్యనక్కరలేదు. ఇది మంత్రివర్గము [illegible] సభలో [illegible] మాత్రమే పెట్టవలయును. [illegible] ఆధారమేర్పరుపబడినది.

శాసనసభలయందు ప్రవేశించు కార్యనిర్వాహక [illegible] సంస్థానముల ప్రతినిధులుందురు. కొన్ని సంస్థానముల ప్రతినిధులకు కేవలము ఫెడరలు శాఖలతో మాత్రమే సంబంధము కలిగియుండు [illegible] చున్నది. ఈ పద్ధతిలో మంత్రులు సర్వ [illegible] సమష్టిగ బాధ్యులై యుండుటకు వీలుగను [illegible] కలుగనున్నది. దీనినిబట్టి మంత్రుల రాజీనామా విషయములో సంస్థాన ప్రతినిధులు కూడ పాల్గొనవలెను బద్ధులై యుండవలయునని నిర్ణయించిరి. అదియెప్పటి తక్కిన సంస్థానములకు సంబంధము లేని విషయములలో వారు జోక్యము గల్పించుకొనరు.

ఫెడరలు (అఖిల భారతమునకు సంబంధించినవి) కేంద్ర రాష్ట్రీయ, (బ్రిటిషు ఇండియాకు సంబంధించిన), ప్రొవిన్షియల్ (రాష్ట్రములకు జెందినవి) శాఖలు మూడింటికిని వేరువేరు కొన్ని ప్రత్యేకశాఖ లుండవలెనని దీనిపై [illegible] ప్రభుత్వముల కుండునో, రాష్ట్ర ప్రభుత్వముల కుండునో నిర్ణయము కాలేదు. ఫెడరలు శాసనములు రాష్ట్రములలో సరిగా పాలింపబడునట్లు చూచుటకై ఫెడరల్ ప్రభుత్వము వారికి తగిన యధికార ముండవలయును. సంస్థానములలో కేవలము ఫెడరలు ప్రత్యేకముగా [illegible] యుండును. రాష్ట్రీయుల విషయములో పలు రాష్ట్రములకు జెందిన పరస్పర విభేదములకు కారణమైన విషయములపై ఫెడరలు గవర్నమెంటువారికి కొంత యధికారముండును.

## హిందూసంఘము—వైధవ్యము

"చాంద్" పత్రికాభిప్రాయము

[illegible] వెలువడు "చాంద్" మాస పత్రిక జనవరి సంచికయందు "హిందూ సంఘము—వైధవ్యము" అను శీర్షిక క్రింద నిట్లు సంపాదకీయము వ్రాయబడినది:—

దురదృష్ట హిందూ సంఘము నేడు వివాహమయ్యీ కానివారిని—వివాహమయ్యీ విధవలు కాని [illegible] నయందుంచుకొని సంఘము, సంఘమని విజ్ఞప్తీయుచున్నది. ప్రస్తుత దశయందు ఉన్నతి గృహములందలి యువతులు నేరుగను [illegible] సౌఖ్యములను ననుభవించక పడియున్నవి. వీటికి కారణమేమని యాలోచించిన, ప్రస్తుతము దేశమునందున్న వివాహ చట్టములోని లోపములని స్పష్టమగుచున్నయది. ఒకానొక నాడు యీ ననుకూల స్త్రీపురుషులఅన్యోన్య సౌఖ్యమున్నకై నియమించిన చట్టము, నేడు స్త్రీల నధోగతి పాలు జేసి వారిని సర్వకష్టముల ననుభవింప జేయుచున్నది.

ప్రస్తుత దశయందు వ్యవహారమునందున్న మనహిందూ వివాహ చట్టము ప్రకారము పురుషుడెవడైనను వివాహమాడుటయేగాక, ఎందరినైనను తెక్కకు మీరిన ఉంపుడు కత్తెలను పెట్టుకొనుచున్నాడు. దీనికి అంతు పమాత్రమును లేదనియే చెప్పవచ్చును. ఇస్లాం మతమందును నీ యాచారము కలదు కాటికి కాలుచాచి పనికిమాలిన ముదుసలులును ఉంపుడు కత్తెల నుంచుకొనుటలో మన చట్టము ప్రకారము మాత్రమును అభ్యంతరము లేదు. కాన, హిందూ మహమ్మదీయులందు నీ యాచారము కలదని దృష్టమగుచున్నది. అయినను ఇస్లాము, క్రైస్తవ మతములందు స్త్రీకి కొన్ని హక్కులు ప్రసాదింపబడియున్నవి కాని హిందూ సంఘమునందలి వారికట్టి హక్కులు లేవు.

మరొక విషయమేమన పురుషుడు సందర్భము, చెడగాని, మైనను వ్యభిచారియైనను, స్త్రీనిపరి పరి విధముల హింసించినను ఆమెను పీల్చి పిప్పిచేసినను, ఆమెను విడనాడి మరొక వివాహమాడినను ఆ యమ భార్యయే యనుపించుకొనును. ఇదంతయు పరికించి చూచిన స్త్రీలకు హక్కులులేక పురుషులకుండుటవలననే ఈ అనర్థము కలుగుచున్నదని తేలుచున్నది.

సంపాదకీయమును ముగించుచు పత్రిక ఇట్లు కోరుచున్నది:—

పునర్వివాహము శాస్త్రాంగీకారము. కాని అది ధర్మస్మృతి [illegible] యములులోనికి వచ్చును. దాని గురించి మేము ప్రస్తుతము వ్యాఖ్యానము గావించుటకు తలచుకొనలేదు. ఏలన ఇదియ్యది ప్రభుత్వ శాసనముగా అంగీకరింపబడినది [illegible] సంస్కర్తల కుర్చియే నాకింత తెలుపదలచినారము.

ధర్మశాస్త్ర రీత్యా స్త్రీకి పష్ట విధముల హక్కులు కలవు. అందు పునర్వివాహ హక్కొకటి ఇట్లున్నదు హక్కులుకూడ వీరికి చట్టరూపమున ప్రసాదింపజేయుటకు ఈశ్వర చంద్రుని బోలిన త్యాగ ధనులును, విద్యాపారంగతులును, మేధావంతులును, సంఘసంస్కార ప్రియులును ఉద్భవించ దైవమును ప్రార్థించు చున్నాము.

# విధవోద్వాహ శాసనము

(వేంకటేశ్వర గుప్త గారు వకీలు సదాశివపేట)

ప్రస్తుతము అస్సెంబ్లీలో బలగు శ్రీయుత పండిత కేశవరావు గారొక (వీరు క్షేమ మతస్థులకుటుకు నివర్తనములు గలవు) "విధవా వివాహ శాసనము" ను శాసనసభలో ప్రవేశ పెట్టియున్నారు. ఇట్టి శాసనమును దృఢపరచుటకు శాస్త్రముల తో పాటు యుక్తివాదనలను కూడ చేయుచున్నారు కావున సాధ్యమైనంతవరకు సంక్షిప్తముగా యీ శాసన ప్రాశస్త్యమును గురించి యాలోచించవలసి వచ్చినది.

## శాస్త్రములు

శ్రుతిస్మృత్యాది ప్రమాణ గ్రంథంబుల్ విధవా వివాహము నెంతవరకు నిరాకరించుచున్నవో యీ క్రింది యుంశ ములు విశదీకరించును.

కృష్ణ యజుర్వేద బ్రాహ్మణా ఉ-ఉ-౩

బ్రా॥ యదేకస్మిన్యూపే ద్వేరశనే పరివ్యయతి తస్మాదేకో ద్వే జాయే విందతే యన్నైకాం రశనాం ద్వయోర్యూపయోః పరివ్యయతి తస్మాన్నైకా ద్వౌపతీ విందతే.

సాయణాచార్య భాష్యం॥ లౌకికదృష్టాంతే నైకస్మిన్యూపే రశనాద్వయ క్షేపణమన్నిష్టద్, యూపద్వయే రశనా నిషేధ ద్వారా పురుషస్య వివాహద్వయ విధిం స్త్రీయా వివాహద్వయ నిషేధంచ విదధాతీ.

లోక దృష్టాంతము చేత యొక యూపస్తంభము నకు రెండు తాళ్లు (అనగా రెండు పశువుల) కట్టవచ్చును. గాని రెండు యూపస్తంభములకు ఒక త్రాడును కట్టగూడదు అలాగునే యొక పురుషుడు యిద్దరు స్త్రీలను వివాహమాడవచ్చును కాని యొక స్త్రీ యిద్దరు పురుషులను వివాహమాడ కూడదు.

మను- సకృత్ప్రదీయతే కన్యా హరంస్తాం చౌరదండభాక్ ॥
దత్వాపునః ప్రయచ్ఛన్ ప్రాప్నోతి పురుషానృతం,

అర్థము॥ జ్ఞానవంతుడైనవాడు తన పుత్రికను పునర్వివాహము చేయుచో వాడు నరక పురుషానృతమను నరక మనుభవించును.

శ్లో॥ దత్తాపితాయా కన్యాయాః పునర్దానం పరస్య చ
దీర్ఘకాలం బ్రహ్మచర్యం తథామేధాశ్వమేధకౌ
ఇమాన్ ధర్మాన్ కలియుగే వర్జ్యానాహుర్మనీషిణః,
(నిర్ణయసింధు)

ఈవిధముగనే హేమాద్రి బృహన్నారదీయము మార్కండేయస్మృతి, అంగిరసస్మృతి, ఆదిత్యపురాణములలో కలి నిషేధము లయందు, నింక నెన్నియో ప్రమాణగ్రంథముల యందు విధవావివాహ నిషేధము గలదు కాని విస్తరభీతిచే నందు పొందుపరచనైతిని ఇన్నియో ధర్మశాస్త్రములు విధవావివాహ నిషేధమును బోధించుచుండ వాటినన్నిటిని విడదీసి కట్టి "వాగ్దానోత్తరం" , వాగ్దానోత్తరం రమ దతే అన్యోవివాహః" అనగా వాగ్దానానంతరము సప్తపదికి పూర్వమందు గతించిరేని అట్టి కన్యకు వివాహము మరియొకనితో చేయవచ్చునను శీఘ్రక క్రింద వ్రాయబడిన శ్లోకమును చూపి విధవా వివాహము శాస్త్ర సమ్మతమని నిరూపించబూనుట పనంజనము గాదు శాస్త్ర విషయము లట్లుండ యుక్తిహేతు వాదముగనైననూ కోదు విధవా వివాహ నిరర్థకములని దృఢపడినది.

## హేతువాదము

సప్తపదానంతరము బ్రాహ్మణ వివాహమునందు నిషేధింపబడెను. రక్షసాది వివాహము లందును స్త్రీ జనని జనకుల గోత్రమును వదలి మంత్రసంస్కారముచే స్వామి గోత్రమును పొందునని శాస్త్రప్రమాణములు గలవు కావున భర్తృ సంగమముచే ఆమె అర్ధాంగినియగు భార్యను నిరసించి మానము సంగుట తెల్యాదికిని వీలు కానేలేదు స్వామిగోత్రము మంత్రసంస్కారముచే ప్రవేశించిన స్త్రీ భర్తృగోత్రమును వదలి తిరిగి జనని జనకుల గోత్రమును పొందునని ప్రమాణము లెందును లేవు. కావున యట్టి విధవను మరల కన్యకగా యెవ్వరును ఒప్పుకొనరు. [illegible]

కన్యాదానములేని వివాహము శాస్త్రసమ్మతము కాజాలదు స్త్రీకి యిష్టపూర్వకముగా వివాహమాడినయెడల నయ్యది ధర్మ విరుద్ధము గావున అట్టి దంపతులకు కలిగిన సంతానము నిరతము దూష్యమైనది యావజ్జీవము సహధర్మచారిణియై యుండుటకు ప్రమాణపూర్వకముగ పాణిగ్రహణము చేసిన చేయి బలవంతముగ భర్తృగమనముచే రద్దుకానేరదు. సంతానహీన జగతించిన భర్తకు తిలోదకములు ౦ గురాతని సతి పునర్వివాహమాడినచో పితృకర్మకు లోపము గలుగును, మనోవాక్కాయకర్మలచే ప్రోత్సాహకరమగు వేరొకని కల్పించి యావిధ మరియొకని నాశ్రయించి నయెడల పాతివ్రత్యధర్మమునకు భంగము కలుగును. ఒకటి భర్తృకుటుంబమును వదలుకొని ద్వితీయ తృతీయతో భర్తలు చేరినపుడు పూర్వపుభర్తల కుటుంబమువారలకు స్త్రీ సంబంధము ను త్రెంచుకొనుమార్గ మెయ్యది? అని గతించిన దని ఆలోచన పట్టకలయునా? ఆ శౌచము పట్టనియెడల కర్మకాండ (ఆశౌచ ప్రకరణము) కు వ్యతిరేకమగును పట్టినచో ప్రకృతి విరుద్ధమగును కర్మకాండ సమ్మతముకాదరేని ద్విజత్వమే లోపించును, విధవావివాహోపకరమగు మంత్రము లెందును లేవు

## వ్యభిచారము

పునర్వివాహముచే వ్యభిచారము తగ్గునని భావించుట పొరపాటు కామాంధులగువా రీదుష్కృత్యముల కలవడిన యెడల పాపని తగదని వారించి దండించు ప్రయత్నములు చేయుటకు మారుగా తాగలేనిప్పిల్లి జోర్ల దోసిననట్లు జాతీయులనందరిని బహిరంగముగ పునర్వివాహము మాడుమనుటలో నా కృత్యము నే బోధించుట ఎట్టి యుక్తము నేర్పని బోధపడదు. వివాహమే వ్యభిచారము తగ్గించు ననిన సుహాసినులు వ్యభిచారముచేయుట లేదా? అప్పుడు పురుషునికి పెండ్లి రెట్లు స్త్రీకి కామంబధికంబు కావున ఏకకాలమందుకూడ ఒక స్త్రీ కొక్కొక భర్తలుండవచ్చునని తీర్మానించవలెనా? ఈ వాదముగూడ అనేక యుక్తులచే ఒప్పదగనదేమో యెంత ... శాస్త్రనిషిద్ధ కామకము నో పాయముల చరించుట చేసినే వ్యభిచార నిరసనగును.

## భ్రూణహత్య

విధవా వివాహ నిషేధమే శిశు హత్యలకు కారణమని తలంచదగదు అమెరికా మున్నగు దేశములందు మన దేశముకన్న నెక్కువగా జరుగుచున్న శిశు హత్యలకు కారణమేమి? అందులో జరుగుచున్న భ్రూణహత్యలకు హేతువెద్ది? హిందూ స్థానమునందే విధవావివాహమాచారణమున్న మతస్థులలో జరుగుచున్న శిశుహత్యలకు హేతువేమి? పారిసు నగరమున హిందూస్థానముకంటె నెన్నియో రెట్లెక్కువగా శిశుహత్యలు జరుగుచున్నవనుటకు నిదర్శనములు కలవు మన పూర్వ ఋషులు స్త్రీల వివాహవిషయమై యేర్పరచిన నిబంధనలను హైందవ స్త్రీల పాతివ్రత్యమును ఆంగ్లేయులు కూడ పొగడియున్నారు వాటినింక పొందుపరచుటకు బాహుళ్యభీతిచే మానుకుంటిని గావున విధవావివాహ నిషేధమే శిశుహత్యలకు మూలమని భావించవలదుకాక.

## వితంతువుల సంఖ్య

విధవా వివాహ నిషేధము లేని మహమ్మదీయుల లోనను వైధవ్యము నిరులలేక. నైజాం రాష్ట్రమునకే హిందువులలో నూటికి ౨౦ మంది విధవలుండ వివాహ పరిమితిలేని మహమ్మదీయులలో ౧౫ మంది కలరు. విధవల సంఖ్య నభివృద్ధియగుటకు కారణము శాస్త్ర నియమముల పాటించని వివాహములు చేయుటకూడ యొకటని చెప్పవచ్చును విధవల సంఖ్య యభివృద్ధియగునని వారికి పునర్వివాహములు చేసి పాతివ్రత్య భంగము చేయుట చోరుల సంఖ్య యభివృద్ధియగుచున్నది కావున చౌర్యము న్యాయసమ్మతముగా చేయవలయునన్నట్లున్నది.

## వితంతువులు మతాంతరులగుట

మతభ్రష్టులగువారును మతాంతరులగువారును పెక్కండ్రు పురుషులే గలరు. కాని స్త్రీలు సాధారణముగా కాజాలరు వారికి సాహసము లుండినను పురుషులకంటె తక్కువగా; హైందవధర్మములు ప్రవహించుచునే యున్నవి ఎవరో "సామాజ్యము" వంటి వార్త్రలు ప్రచురింపబడిన చారిత్రక బోధ ఫలితముగా మతాంతరులయినంతమాత్రమున విధవలందరు మతాంతరులగుదురనుట సరికాదు. బ్రహ్మ సమాజకులు విజాతీయ పురుషులతోగూడ వివాహమాడ నంగీకరించుచున్నారు యిట్లున్నను హైందవులు సనాతనధర్మ ప్రభావమునకు మారుగా ధర్మ విధ్వంసకులగు కార్యములాచరించ బూనుటయు హైందవేతరులు తమ మత ప్రచారము చేయుటయు నిరసించి ముఖ్యకారణమని గోలకొండ పత్రికలో "కాశీమొహాల్" గారు వ్రాసి యున్న లేఖలు మాత్రమే వితంతు వివాహ నిషేధమువలన "ఒలిజ" "కోలీ" మొదలగు జాతియందే మతాంతరు లయినట్లు దృఢపడుచున్నది కాని వారు విధవలో, సధవలో ఆస్థానిలో తెలియకున్నది వివాహ ఆవిష్కారమునకు సంబంధించి సమస్యకానేరదు ప్రస్తుతము శారదాచట్టము శాసనము ద్విజాతీయులకు మాత్రమే సంబంధించినది కావున పత్రికాధిపతిగారు గావించిన సూచన నిరుపయోగము.

## వితంతువుల గతి యేమి?

బధిరత్వ, పంగుత్వ, మూకత్వ, అంధత్వాది నానావిధ వికలాంగ ధర్మంబులును దారిద్ర్య వైధవ్యాద్యాది వివిధ క్లేశంబులును ప్రాణి సముదాయంబునకు వారివారి పురాకృత కర్మజనిత ఫలములై బాధించుచుండును. ఇట్టి విధిగతి నతిక్రమించుట కేరికినిశక్యంబుగాదు ఒకవేళ సాధ్యంబైనను నయ్యది ధర్మవిరుద్ధంబగును దీనిబట్టి వితంతువుల గతి రెండు విధములుగా చెప్పవచ్చును-ఒకటి సుగతి రెండవది దుర్గతి, సుగతి నపేక్షించువారు శాస్త్రానిషమానుసారము బ్రహ్మచర్యాశ్రమావలంబులై తమజీవితమును లోకోపకార కార్యములయందు ప్రయోగించి వైధవ్యము దైవికృతమని దలంచవలయును. దుర్గతి నపేక్షించువారు శాస్త్ర నియమంబుల నతిక్రమించవచ్చును శ్రీ గీతా వాక్యానుసారము శ్రుతిస్మృతి ధర్మంబుల నతిక్రమించువారు భగవద్ద్వేషులగుదురు

## విదేశీయులు

అనిబిసెంట్, బ్రాడ్లా, పించార్డు మొదలగు విదేశీయులైనను కొందరు హైందవధర్మముల గొనియాడి యుండ బహుళముల మొదలగువారు మన ధర్మముల పరిహసించెదరను వాదము హాస్యాస్పదము ప్రపంచములో నిరీశ్వరవాదులు గలరు ఈశ్వరవాదులుగలరు. ఇట్టులకట్టక తిరుగ నిచ్ఛగించువారు కలరు. సోదరినివరించుమాదువారు గలరు ఇంక నెన్నియో దురాచారముల నాచరించువారు కలరు కాని మనము వారిపథ ము ననుసరించుట కర్తవ్యము గాదు.

## సంతానము

పై యంశములనుబట్టి విధవా వివాహము శ్రుతిస్మృతి పురాణేతిహాస నీతి మత దూషితంబై పాతివ్రత్యధర్మ విధ్వంసకరంబై కర్మల నిర్మూలించునని యట్టి దంపతులకు గలిగిన సంతానము అక్రమ సంతానమనబడును. ఇందుకు ధర్మసూత్రములు గలవు.

## శాసనము

మతవిషయములను గురించి శాసించుట ప్రభుధర్మము కానేరదు అవిధగ సన్నిర్మితములు వార్ బర్టు స్పెన్సర్ మొదలగువారు మతధర్మములను శాసనసభలలో చర్చించుట అజ్ఞానకరమని నుడివియున్నారు. ఆంగ్లేయ రాజనీతికోవిదులగు కొందరు మహానుభావులు మతములను గురించి చర్చించుట ప్రభుత్వధర్మము కాదని నుడివియున్నారు. ఇట్టి వాక్యరత్నములు కొన్ని రాజాబహాదూరు కృష్ణమాచార్యుల వారు మన ప్రభుత్వశాఖవారికి పంపియున్న లేఖలో గాంచవగును. బ్రిటిషు యిండియాలో యీ శాసనము అమలులోనికి వచ్చినను అచరణకూర్పమై శారదాశాసనమువలె నిరర్థకమైనది. వినను ఒక రాష్ట్రమందొక శాసన మున్నంతమాత్రమున నిరరాష్ట్రములందు వాని నకలుచేయుట యుక్తము గానేరదు. శాస్త్రములనంతటి వ్యవహారిక విషయములను పెచ్చికముగు మతతంత్రములను కుటుంబానుసారము కాలమానముల ననుకరించి ఆయా మతస్థుల కోరికపై ప్రభుత్వమువారు మార్చుట ధర్మవిరుద్ధము కానేరదు కాని ఆచారములకును కర్మకాండకును విధివిహిత సంస్కారములను అత్మకును సంబంధించిన వివాహాది కార్యముల యందును జోక్యము కలిగించుకొనుట విప్లవమునకు కారణమగును.

## పురుషులకేల పునర్వివాహము?

స్త్రీల వైధవ్యము పురాకృతకర్మఫలమని యనుభవించ వచ్చునుగాని పురుషులేల విధురత్వ మనుభవించగూడదని ప్రశ్నించవచ్చును. కాని శ్రుతులే పురుషులు యెన్ని సారులైన వివాహమాడవచ్చునని బోధించుచుండ వానికై మన చిన్న బుద్ధితో చర్చించుటయనుగుర, పురుషులు సూర్యకాంతమణి వంటివారగుటచే యీ విషయమై విపులముగా వ్రాయుటకు వ్యాసము కానున్నది స్త్రీ పురుషులకు శరీరనిర్మాణములో నిదివరకే యనేక భేదములు కలవు

---

## పురపాలక సంఘ సమావేశము

### వినోదములపై పన్ను విధించుట గూర్చి చర్చ

(మా ప్రత్యేక ప్రతినిధి)

ఇస్ఫందారు ౨౨ వ తేది మధ్యాహ్నము ౪ గంటలకు పండిత రాయ విశ్వేశ్వర నాథుగారి యాధ్యక్ష్యమున పురపాలక సంఘ సభసమావేశ మయ్యెను. మొత్తము ౨౭ గురు సభ్యులలో ౧౩ గురు మాత్రము వచ్చియుండిరి. ఇంతకుపూర్వము ప్రవేశ పెట్టినట్టియు, నేటి సమావేశములో ప్రవేశపెట్ట బడినట్టియు, విషయములనుండి ౧౨ విషయములు పరిష్కరింప బడెను. ముఖ్యమైనవి దిగువ ముద్రింప బడినవి:—

**షేక్ ఖాన్ సా॥ అమీను సెలవు దరఖాస్తు**

మహమ్మదు షేరుఖాన్ సా॥ మూడుసెలల వ్యాధి సెలవు ఇయ్యవలెనని దరఖాస్తు పెట్టుకొనెను. అందుచే ఇది సభలో అనుమతి కొఱకు ప్రవేశపెట్ట బడెను. సభ్యులలో విరుద్ధాభిప్రాయములుత్పన్న మగుటచే ఒక ఉపసంఘము నియమింప బడెను. కాని తరువాత ప్రభుత్వము వారిచే పంపబడిన ఒక మురాసిలా చదువబడెను. ఇందు సెలవు అంగీకరించినట్లున, తాత్కాలికముగా నాపదవిపై వేరొకరిని నియమించి నట్లును, యుండెను. అందుపై దిగువ తీర్మానము ఏకగ్రీవముగా నంగీకరింపబడెను:—

"ప్రభుత్వము వారిచే తాత్కాలికముగా నియమింపబడిన వ్యక్తికి ఆ పదవిపై నియమింపబడు నధికారము సంక్రమించి లేదు. ఎల్లప్పుడును తాత్కాలిక పదవిపై అపదవి పొందు అధికారము గలవాడే నియమింప బడవలయును. కావున ప్రభుత్వమువారు ఈ విషయముపై పునర్విచారణ సలిపి ఈ పదవిపై నెవరిని నియమించ వలయునో తెలుపవలయును."

**సినిమా, థియేటరులపై పన్ను విధించుట**

ఈ తీర్మానమును కమిష్నరు సా॥ నగరములో సినిమాగృహములు పెరుచుగా స్థాపింపబడు చున్నవనియు, ఇందు ఆరోగ్య విధానము గలిగి యుండుట అవశ్యక మనియు, ఇందుచే వినోదముల పన్ను (Amusement Tax) విధింపబడు టావశ్యకమనియు, బొంబాయి నగరమున వినోదముల రాబడిపై రూపాయికి 3 అణాలు పన్ను విధించుచున్నారనియు, ఈ నగర పరిస్థితులనుబట్టి రూపాయికి ౨ అణాలు విధింప బడవలయు ననియు తీర్మాన ముపపాదించిరి.

ఇందుపై పింగిలి వేంకట రామారెడ్డిగారు బొంబాయి నగరమున నీపన్ను ప్రభుత్వమువారు గైకొందురు ఇచట పురపాలక సంఘము వారు గైకొనవచ్చునా యని ప్రశ్నించిరి.

వామన్ నాయకుగారు అచట సినిమా అధికారుల ఆదాయమునకును ఇచటి సినిమా అధికారుల ఆదాయమునకు వ్యత్యాసము గలదని తెలిపిరి.

కోత్వాలుసా॥ రెసిడెన్సి, సికింద్రాబాదులో నిట్టి పన్ను విధింపబడు చున్నదా యనియు, అచట విధింపబడకున్న చో నిచటకూడ విధింపకూడదనియు, మోటారు టాక్సు హెచ్చించుటచే చాలమంది రెసిడెన్సి ఇలాకాలో నెంబర్లు వేయించుకొను చున్నారనియు, ఇదికూడ నట్టులే జరుగునని యనిరి.

తరువాత వోటుకు నేయగా 2 గురు సినిమా పన్ను విధింపకూడదనియు, ౬ గురు పన్ను విధింపవలయు ననియు అభిప్రాయ మిచ్చిరి. అందుపై ఈ తీర్మానము నెగ్గెను.

*[illegible]* గంటలకు సభ ముగిసెను.

## బొంబాయిలో మహాత్మునకు స్వాగతము

### లక్షలకొలది ప్రజలు ఆజాదు మైదానమునకు వచ్చుట.

### జనసమ్మర్దము వలన ఒక స్త్రీ మరణించుట

గాంధి మహాత్ముని కారాగృహము నుండివచ్చిన పిమ్మట మొదటిసారి ఈనెల ౨౭ తేది సాయంకాలము ఆజాదుమైదానమునం దుపన్యసించునని తెలియుటచే పెక్కు లక్షలమంది ప్రజల చటికి చాల వ్యవధి యుండగనే వెళ్లిరి. వేలకొలదిగ స్త్రీలు కాషాయ చీరలను ధరించి మైదానము నందు మధ్యభాగమున చేరియుండిరి.

సాయంకాలము ౬ గంటలకు సభ ప్రారంభమగునని ప్రకటింప బడినను మధ్యాహ్నము ౨-౩౦ గంటలనుండియు గుంపులుగుంపులుగ ప్రజలచటకు పోవుచునే యుండిరి. అచట గొప్ప యేర్పాటులు చేయబడెను. చాల వాగ్విజృంభణ యంత్రములుగూడ సమర్పబడెను. కాని పెక్కులక్షల జనులచట చేరియుండుటచే సభలో రోదనమిక్కిలి హెచ్చుగా నుండెను. కాన మహాత్ము డుపన్యసించుటకు వీలుగా కనబడలేదు. సరిగా ౬ గంటలకు మహాత్మగాంధి శ్రీమతి సరోజనీ దేవిగార్లును మరి పెక్కుమంది ప్రముఖులును కలిసి వచ్చిరి. గాంధి మహాత్ముడు వేదికపైన నిలువబడగానే జయనినాదములు యెంత సేపటికిని చల్లార కుండుటచే నాసభలో మహాత్ము డుపన్యసించుట కట్టి అవకాశము లేకుండ పోయెను. అంతట మహాత్ముడు వేదికపై సమర్పబడిన ఉన్న తాసనము పైన పది నిముషములసేపు నిలువబడి యెల్లవారికి దర్శనమొసగెను. ఆపది నిమిషములను జయధ్వానములు విరామములేకుండ చెలగుచునే యుండెను. అంతట మహాత్మునకు పుష్పమాలలను సమర్పించిరి. పుష్పమాలావృతుడగు మహాత్ముడు బద్ధాంజలియై యెల్లవారికిని తనకృతజ్ఞతను వెల్లడించి సభలో నుండి వెడలిపోయెను.

**దెబ్బలు తగులుట**

వెంటనే ప్రజలలో సందడి ప్రారంభమైనది. ప్రజలు త్రోసుకొన సాగిరి. కొందఱు త్రొక్కుడు క్రింద పడిపోయిరి. కొందరికి స్వల్పముగా దెబ్బలు కూడ తగిలినవి. ఆజాదు మైదానమున జనసమ్మర్దమధికమగుటచే దెబ్బలు తగిలినవారిలో ౩౧ మందిని హాస్పిటలులో చేర్చుకొనిరి. వారిలో నొకస్త్రీ అచట చనిపోయెను.

**పటేలుగారిని చూచుట**

గాంధి మహాత్ముడు డాక్టరు పి యస్. పటేలుగారి గృహమున కేగి వి. జె. పటేలుగారితో సంభాషించెను.

**కాంగ్రెసు హాస్పిటలుకు వెళ్లుట**

అటుపిమ్మట మహాత్ముడు కాంగ్రెసు హాస్పిటలుకు వెళ్లి అచట చికిత్సను బడయు చున్నవారితోను అచట వైద్య సహాయము చేయు చున్నవారితోను కొంతసేపు సంభాషించెను. అన్ని వార్డులలోనికిని వెళ్లెను.

## గ్రామ సమాచారములు

### గారిపల్లి

(ఒక విలేఖరి)

ఈ గ్రామము కరీంనగరం జిల్లాయందలి సిరిసిల్ల తాలూకాలో చేరినది కరీంనగరమునకు దక్షిణముగ ౧౨ మైళ్లదూరమున నున్నది గృహసంఖ్య కొత్తపరిగణనబట్టి ౩౦౦ జనసంఖ్యయొక్క లెక్కలు జరుగుచున్నవి ఇక్కడొక ప్రాథమిక పాఠశాలగలదు. ఒకచిన్న గ్రంథాలయము కూడ గలదు

**ఉచిత రాత్రి పాఠశాల**

కొందరు యువకులచే ఇటీవల యొక రాత్రి పాఠశాల స్థాపింపబడినది ఇది ముఖ్యముగా అది రైతుల కొరకు నిర్దేశింపబడినది. నృత్యకులు, అస్పృశ్యులు పై పాఠశాలకువచ్చుచున్నారు విద్యార్థులసంఖ్య ౩౦ వరకుగలదు

**విశ్వబ్రాహ్మణ సంఘము**

పుష్యమాసములో ఇక్కడి విశ్వబ్రాహ్మణులందరుగూడి యొక సంఘమును స్థాపించుకొనిరి. మద్యమాంసాదియు భక్షణ నిషిద్ధము చేయుటకై తీర్మానించుకొనిరి పై సంఘము పరిసర గ్రామాదులకు యాదర్శప్రాయమై వృద్ధిబొందునుగాక!

**ప్రభుత్వ పాఠశాల**

ఈ పాఠశాలలో ఉపాధ్యాయులు *[illegible]* పనిచేసినచో విద్యార్థులసంఖ్య ౧౦౦ వరకు చేరును. కాని వారు శ్రద్ధాళువులు కారు *[illegible]* విద్యార్థులు *[illegible]* దీనికి పంపకపోవుట విచారణీయము

**జనాదుపేట**

ఈ యూనస్ పై గ్రామమునకు మిక్కిలి సమీపములో నున్నది ఈ పేటలో బహుకాలము *[illegible]* ఇక్కడ సుమారు సంవత్సరకాలమునుండి యొక రాత్రి పాఠశాల కొందరు యువకులచే నడుపబడుచున్నది.

## ప్రకటనలు

(కోటమర్తి నాగేశ్వర శర్మగారు)

ఏదేని వ్యాపార మారంభించు తలంపు జనించినచో దానివలన లాభదాయకముగ నుండునో నష్టమే కలుగునో యను సందేహము లుండకమానవు. "వ్యాపారే వసతే లక్ష్మీః" అని భర్తృహరి సుభాషితము. వ్యాపారము పట్టి సన్యాయించదేని మనమేదేని వ్యాపారము నారంభించుటకు ముందు [illegible] మీరివరకు వ్యాపారము చాలకాలము యుక్తముగ కొనసాగించుచు వ్యాపారవిజయము గాంచిన వ్యాపారులు, తమయొక్క వస్తువులను వాటిపైననే గాక తా మొనరించు ప్రచారముపై యెక్కువగా ఆధారపడి యుండునను యంటెట్టి యభిప్రాయ భేదములు నుండవని నమ్మెదను. ఈ ప్రచారము స్వస్థానమునందు తనకుగల పలుకుబడి వ్యాపార ప్రవర్తన, వాణిజ్యపు శుభ్రత మొదలగు వాటినిబట్టి కలుగవచ్చును గాని యన్యదేశములకు [illegible] ప్రకటనల మూలముననే తగినంత ప్రచారము కలుగును. నేటివలె పూర్వకాలమున ప్రకటనల సౌలభ్యము లేదుగదా? అనాడు వ్యాపారము విజయవంతముగ నుండెడిదికాదా? యను ప్రశ్న మీరడుగవచ్చును. కాలమెట్టి దైనను నుండును. నాన కాలమాటియాధార పరిస్థితులు [illegible] అనాడు కొనదలచినవారు స్వయముగా తమదగ్గరకు వచ్చి [illegible] లనియుంచెడివారు. [illegible] దినములు నిర్ణయించుటకు సాధారణముగ నలవాటు. ఆ కారణముచేత పోటీ (Competition) కేపాటుండెడిదికాదు. [illegible] లాభపడవలెను కొని దుకాణమును మంచి పని పంచరములందు [illegible] సరుకులు [illegible] లాభము నంది [illegible] ప్రస్తుత వ్యాపారమునందు నేను పోటీ మితిమీరినది. ఆ కారణమున వర్తకుడు తన సరుకులను వచ్చునట్లు చేసికొని తనవ్యాపార మభివృద్ధి గాంచెందుకొరకు మిక్కిలి పాటుపడు విధి ఈ విధులయందు ముఖ్యమైనది ప్రకటనము. లోకమునకు సుప్రసిద్ధమైన [illegible] దే వ్యాపారము కృతకృత్య మందదనుట నిస్సంశయము. అది దినదినము మనమెరుగుచున్న [illegible] కంపెనీ వారెంత వ్యయము భరించి ప్రకటనలు జేయుచున్నారో గమనించుడు. [illegible] ప్రకటనలకొరకు పాశ్చాత్య దేశములు [illegible] అమెరికా మన దేశీయ వ్యాపారసమితి [illegible] సంవత్సరమునకు 700,000 000 డాలర్లు ప్రకటనలకు వ్యయపరచుచున్నారట. వారికెంతటి ప్రతిఫలమో లేకుండిన [illegible] వచ్చు చుండు. దేశమున ప్రకటనలకు [illegible] వారు [illegible] ప్రకటనలకై వెచ్చించు ధనము దండుగ [illegible] మాధించుటయే [illegible] కొరకు [illegible] దేశీయులలో ప్రకటనల [illegible] మిక్కిలి [illegible]? [illegible] ప్రచారము కలుగుటకు [illegible] పెట్టి కొంత ప్రకటనల క్రింద వెచ్చించి [illegible] ప్రకటనాసక్తత లేదని [illegible]. ఇది గొప్ప లోపము. మిక్కిలి [illegible] "[illegible]" [illegible] కొంత వెచ్చించుచున్నారో గమనించుడు. వారి ప్రకటనలు [illegible]? సుప్రసిద్ధ [illegible] ప్రకటనాసక్తత లేదనిరే [illegible] ధనమేల వెచ్చించెదరు? దినదినము లాభము [illegible] ధనవ్యయము వల్ల లోనగుదురా? ప్రపంచమునందు వ్యాపారమున [illegible] అమెరికా [illegible] ప్రకటనలకు [illegible] వెచ్చించి కొట్లకొలది [illegible] చుచున్నారు.

[illegible] ప్రకటనల [illegible] ప్రకటనలు [illegible] జాగ్రత్తతో కొన్ని [illegible] యనుకూలించి [illegible] యేమాత్రమును [illegible] సలహాల [illegible] గ్రంథములు [illegible] ప్రకటనల [illegible] ప్రకటనలు [illegible] గలవి. వైద్య [illegible] సంబంధించిన [illegible] ప్రకటనలు [illegible] వచ్చినవారి [illegible] ప్రకటనల [illegible] సమయమున ప్రజల దృష్టినాకర్షించు [illegible] ప్రకటనలు [illegible] కొన్ని ప్రకటనలు సత్యదూరము [illegible] జనులను [illegible] ప్రకటనల [illegible] [illegible] వస్తువుల [illegible] వ్యాపారులకు లాభవృద్ధి కొరకు [illegible] మోసము కలుగుట [illegible] [illegible] ప్రాయించి భంగపడుచున్నారు. తాము భంగపడినంతనే యిట్టి భంగపాటునకు సరియగు కారణమెరుగలేక ప్రకటనలు నిరుపయోగములను నభిప్రాయమును స్థిరపరచుకొనుచున్నారు. [illegible] ఇంటిలోనిరుండలు [illegible] ప్రకటనలను [illegible] మిక్కిలి తక్కువలో [illegible] నిర్వహించుకొనదలచువారలకెట్టి యుపయోగము లేదు. ప్రకటన [illegible] [illegible] పుస్తక [illegible] చర్విత చర్వణముగ [illegible] మొదలగువాటిచే [illegible] ప్రకటించుచున్న [illegible] ప్రచారముగల పత్రికలయందును బహుజన సమ్మేళన స్థలములందును [illegible]. అప్పుడే యింతవరకు మనోహరములగు కొనితములకు [illegible] ముద్రించుట మంచిది. సాధ్యమగుచో [illegible] ప్రకటించి [illegible] లోకులకు [illegible] తమ వస్తువులని ప్రకటించుట ప్రయోజనకారి [illegible] ప్రకటన [illegible] వ్యాపారములందు పోటీలు హెచ్చుచున్నవి కావున [illegible] ప్రకటనల యందధిక శ్రద్ధాళువై తత్త్వమెరిగి [illegible] నిర్వహించుకొని లాభము నందవలెనని [illegible] విరమించుచున్నాడను.

ప్రకటనల [illegible]

[illegible] ప్రకటనల నొనరించుటెట్లు?

పత్రికలయందు ప్రకటనలు లాభప్రదము [illegible] మాత్రమున [illegible]

## హిందూదేశపు పిల్సుడిస్కీ

రాజప్రతినిధికి రానున్న హక్కులు

ప్రసిద్ధ [illegible] వారల పత్రికయగు "డేయిలీ [illegible]" ఇట్లు వ్రాయుచున్నది—

రౌండుటేబిల్ నాటకము తిరిగి తిరిగి చివరకు, [illegible] మొదలుపెట్టిన జన్మస్థానమునకు చేరనున్నది. అఖిలభారత సమాఖ్యనుగూర్చి ఇవరకు బహు చమత్కార విశేషణములతో గావింపబడిన ఉపన్యాసములు చివరకు భారతీయులను బ్రిటిషు సేవకులుగానే యుండు నట్లొనర్చునట్లున్నది.

తిండికిలేక మలమలమాడుచున్న భరతదేశ కృషీవలులు అయిదు ఓటింగు హక్కులు లేకున్నను, వైస్రాయిగారికి కేవలము విదేశాంగము, దేశరక్షణ, ఋణములకు సంబంధించిన వ్యవహారములు జరుపు హక్కులు కలిగి యున్నను, కిడింగు ప్రభువు ఇటీవల [illegible] మైన ఉపన్యాసము గావించుచు దేశమునకు స్వాతంత్ర్య ప్రభుత్వము [illegible] నున్నదని తెలిపిరి.

ఈనూతన ప్రభుత్వమున రాజప్రతినిధి పార్లమెంటును రద్దుచేయు నంతటి యధికారియై క్రామ్‌వెల్, ముసోలినీ, పిల్సుడిస్కీ లనుకూడ మించిపోవుచున్నాడు. మరొక విశేషమేమన ఇతడు ప్రభుత్వ శాసనము ప్రకారము శాసనసభలందు తీర్మానింపబడిన చట్టములనే కాక, అసాధారణ ఆర్డినెన్సులను గూడ జారీచేయ గలడు.

ఇవ్విధమున సార్వభౌమిక కార్మిక ప్రభుత్వము, చిరకాలమునుండి దాస్యశృంఖలములందు తగుల్కొని యున్నవారికి 1931 వ సంవత్సరమున స్వాతంత్ర్యమివ్వనున్నది.

ఇదియేగాక బర్మా రాష్ట్రమును విభజించి, సరిహద్దు రాష్ట్రముల నట్టేయుంచి, తరతరములనుండి వచ్చుచున్న మహమ్మదీయ వైమనస్యములను రూపుమాప నిష్టములేక నట్టులే యుంచనున్నది.

బర్మాను విడదీసి, చైనాను భరత దేశమునకు దూరముచేసి ఈ దేశమును యుద్ధమునకు పురికొల్పుటయే కాక ఇతర మేమైయుండునని, ఈ సమావేశ ఫలితములకు తెల్పుచున్నవి.

ఈ సుప్రసిద్ధ సమావేశము పూర్తికాక ముందే భారతదేశమునుండి నెత్తురు, నిప్పులకు భయములేదని చాటుటయేగాక, బీదకార్మికులను రాను రాను తమ బాధలను గుర్తెఱుంగుచు, సమ్మెలు మున్నగువాటిని తీవ్రముగా కొనసాగించుచున్నారు, తిరుగుబాటుదారుల యుద్యమమును లేకెత్తుచున్నదనుటలో నిసుమంతయేనియు చోద్యము లేదు.

మా పత్రికయందు నిదివరకే ప్రకటింపబడిన కార్యక్రమము ప్రకారము భరతదేశము అచ్చటి సమిష్టివాదుల (Communists) నాయకత్వము క్రింద ప్రజలు బ్రిటిషు ఇంపీరియలిసమ్ పైనను, సంస్థానాధీశులపైనను, మధ్యవర్తులపైనను, దాడిచేసి, విజయమును గాంచనున్నది.

ప్రముఖులకైనను [illegible]

[illegible] [illegible]

# గోలకొండ పత్రిక

ఏజంట్లు

హైదరాబాదు

1 జి. ఆర్. మూర్తిరబ్బర్ స్టాంపు మేకరు & స్టారిషేరర్ గౌలిగూడ

2 నా. శారీశంకరవర్మ రెసిడెన్సీబజారు

టి ధర్మయ్యాచార్యులుగారుభువనగిరి జిల్లాగోం



REG No N ౪౨ REG. NM.o. 21


# గోలకొండపత్రిక

తూర్పు బజారు హైద్రాబాదు దక్కన్.

సంవత్సరమునకు చందా

రు. ౭-౦-౦

అర్థ ,, ౩-౮-౦

విడి పత్రిక ౦-౧-౪


Printed and Published by G. Ramakrishna Pd. Reddy at Golakonda Power Press, Hyderabad, Editor K. Balkrishna Reddy